గౌరవనీయులైన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్
సెక్రటరీ గారికి (T.S.) సింగరేణి భవన్ హైదరాబాద్-4

# విద్యుత్ బిల్లులు - ప్రజల ఇక్కట్లు

విద్యుత్‌శాఖలు విద్యుత్ బిల్లులు తయారీ విధానాన్ని గందరగోళ పరిచినవి.విద్యుత్ బిల్లులు చేస్తున్న వుద్యోగులే తమచేతిలో వున్న యంత్రాలు లేకుంటే బిల్లులు చేయటానికి గందరగోళపడే పరిశ్చితి. మరి సామాన్యుల సంగతేమిటి పరిశీలించండి సాధారణంగా ఒకే పట్టిక (టేబుల్) ఆధారంగా టెలిస్కోపిక్ విధానంలో బిల్లులు చేసేవారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా 100 యూనిట్ల వరకు చార్జీలు పెంచవద్దంటే విద్యుచ్ఛక్తిశాఖలు 100 యూనిట్ల వరకు ఒక పట్టిక (టేబుల్) మిగిలిన వారందరికీ ఒక పట్టిక తయారు చేసిరి .అవి పెరుగుతూ రెండురాష్టాలలో 5 లేక 6 పట్టికలు అయినవి ప్రస్తుతము తెలంగాణా రాష్టాంలో 3 పట్టికలు వున్నవి. వాటిని ఒకే పట్టికచేసి టెలిస్కోపిక్ విధానంలో బిల్లులు చేయాలి అప్పడే ప్రజలకు న్యాయం జరుగుతుంది

ERC HYDERABAD INWARD
Signature

**ప్రస్తుతమున్న విధానంలో 100 యూనిట్లు దాటితే రు 127=50**

**200 " " రు|| 240=00 అదనంగా చెల్లించవలసివస్తుంది.**

***101 వ యూనిట్ చార్జి రు|| 131-80లు, - 201యూనిట్ చార్జి రూ|| 247-20 అవుతుంది.***

ప్రజలకు మేలు చేయటానికి నెలరోజులు మించిన పిదప బిల్లు చేస్తే దామా షాప్రకారం నెలకెన్నియూనిట్లు అయితే ఆటేబుల్ ప్రకారం బిల్లు చేయమని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశించింది. సంతోషము-ఈ పద్దతి మనపక్క రాష్టాలలో టెలస్కోపిక్ విధానాన్ని ఆచరిస్తూకూడ 20 సంవత్సరాల నుండి ఆచరిస్తున్నారు.

నెల రోజులలో పల బిల్లు చేసినప్పడుకూడ దామా షాప్రకారం నెల రోజులకు ఎన్ని యూనిట్లు లెక్కతేలుతుందో ఆ టేబుల్ ప్రకారం బిల్లు చేస్తున్నారు. అప్పడు బిల్లు పెరిగి పోతోంది ఏమిటి చేయాలి.

ఉదహరణకు- 35 రోజులకు 210 యూనిట్లు కాలితే నెలకు (30రోజులకు)180 యూనిట్లకు రు674=00 అవుతుంది అదనంగా కాలిన 30 యూనిట్లకు కూడ మిగిలిన 30యూనిట్లకు యూనిట్‌కు రు4-30 చొపున రు129=00 కలిపి మొత్తం 803=00 చార్జి చేస్తారు-

అదే 25 రోజులకు 175 యూనిట్లు కాలినపుడు బిల్లు చేయటానికి వస్తే దామా షాప్రకారం నెలకు 210 యూనిట్లు అవుతుంది కనుక L.T.I(B)II ప్రకారం రు 875=00అవుతుంది. అంటే ఒక నెలలో 210 యూనిట్లకు రూ|| 803 లు అయితే మరుసటినెలలో 175 యూనిట్లకు రూ|| 875/-లు అవుతుంది దీనికి చార్జీలు ఆదనం. ఈ విధానంలో చేస్తున్న బిల్లులు చూచి ప్రజలు ఆశ్చర్యపోయి వుద్యోగులను ప్రశ్నించి ఖంగారు పెడుతున్నారు.

కనుక దయతో ఒకే టేబుల్ (పట్టిక)ను వుంచి టెలిస్కోపిక్ విధానాన్ని అమలు చేయాలి విద్యుత్ శాఖలలోని అధిక సంఖ్యాక ఉద్యోగులు సైతం ఇదేకోరుకుంటున్నారు.

| 2016-17 ఆర్ధిక సంవత్సరానికి రిటైల్ సరఫరా చార్జీల షెడ్యూల్ | | | |
|---|---|---|---|
| వినియోగదారుని విభాగం | ఎనర్జీ యూనిట్ | ఫిక్స్‌డ్/డిమాండ్ ఛార్జీలు (రూ||/కిడబ్ల్యు/ హెచ్‌పి./కెవిఎ/నెల | ఎనర్జీ చార్జీలు (రూ||లు/ యూనిట్) |
| ఎల్.టి./గృహావసరం | | | |
| ఎల్.టి.1(ఎ)నెలకు 100యూనిట్ల వరకు | | | |
| మొదటి 50 యూనిట్లు | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 1.45 |
| 51 -100 | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 2.60 |
| ఎల్.టి.1(B)(i)నెలకు 100 యూనిట్లపైన మరియు 200 యూనిట్లవరకు | | | |
| మొదటి 100 యూనిట్లు | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 3.30 |
| 101 -200 | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 4.30 |
| ఎల్.టి.1(B)(ii) నెలకు 200 యూనిట్లపైన | | | |
| మొదటి 200 యూనిట్లు | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 5.00 |
| 201 - 300 | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 7.20 |
| 301 - 400 | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 8.50 |
| 401 - 800 | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 9.00 |
| 800పైన | కె.డబ్ల్యు.హెచ్ | 0.00 | 9.50 |

ప్రజలందరికీ అవసరమైన విద్యుత్ విషయంలో అల్లకల్లోలాలు, అమోమయాలు వద్దు ప్రతి నాయకుడు ప్రతి ప్రజాప్రతినిధులు, ప్రతి మంత్రి ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఈ విషయంలో స్పందించాలి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియవారు తెలియజెప్పాలి కంప్యూటర్ పరిజ్ఞానం వున్నవారు ఎలక్ట్రానిక్ పరికరాలలో స్పందించండి.

రెండు తెలుగు రాష్టాలలో అవసరమైన చర్యలు తీసుకో బడాలి ప్రజలకు మేలు జరగాలి.

భవదీయుడు.

**P.S.R. కృష్ణ ప్రసాద్**

# 5-5-[redacted]/21, Sangeeth Nagar, Kukatpally,
Hyderabad-500072
Cell. 8096008077

P.S.R. Krishna Prasad సాయిశ్రీనిధి గార్డెన్స్ 5-5-21/4/
040. 23063114

పి.యస్.ఆర్. కృష్ణ ప్రసాద్
రజిత ఎన్‌క్లేవ్ - 401,
5-5-23/21, సంగీత్‌నగర్,
కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.
సెల్ : 8096008077
ఫోన్ : 040-23063114

చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్ & ఆర్.ఏ.సి.)
టి.యస్.యస్.పి.డి.సి.యల్. కార్పోరేట్ కార్యాలయము,
గ్రౌండ్ ఫ్లోర్, ప్రధాన కార్యాలయము,
2వ అంతస్తు, మింట్ కాంపౌండ్, హైదరాబాద్ - 500 063.

అయ్యా!

గృహ వినియోగానికి వాడే విద్యుచ్ఛక్తి బిల్లులు తయారు చేయుటకు నాలుగు పట్టికలను సూచించిరి. ఇది ఆమోదయోగ్యము కాదు. ఒకే పట్టిక వుండవలెను. టెలిస్కోపిక్ విధానమును అనుసరించవలయును.

గత చరిత్రను గమనిస్తే, మద్రాసు రాష్ట్రములో మద్రాసు స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారు గృహ వినియోగమునకు విద్యుచ్ఛక్తి ఛార్జీలు క్రింది విధంగా వసూలు చేసేవారు.

1-100 యూనిట్లకు 5 అణాలు.

100కి పైగా మిగిలిన యూనిట్లకు 4 అణాలు.

వ్యవసాయానికి 1 యూనిట్‌కు అణాకాని.

ఈ పద్ధతి కొన్ని దశాబ్దాల తరబడి అనుసరించారు. తరువాత ఏ.పి.లో తక్కువ వినియోగించేవారికి తక్కువ ఛార్జీ, ఎక్కువ వినియోగించేవారికి ఎక్కువ ఛార్జీ చేయడం మొదలైంది. టెలిస్కోపిక్ విధానాన్ని అనుసరించారు. పశ్చిమ బెంగాల్‌లో నాన్ టెలిస్కోపిక్ విధానాన్ని ప్రారంభించారు. దీన్ని చూసి కొణిజేటి రోశయ్య గారు విద్యుత్ శాఖామాత్యులుగా వున్నప్పుడు 1990 దశకం ప్రారంభంలో టెలిస్కోపిక్ విధానాన్ని ఎత్తివేసి కాల్చుకున్న యూనిట్లు ఏ స్లాబ్‌లో వుంటే దానికి అనుగుణంగా మొత్తం యూనిట్లకు బిల్ చేయటం ప్రారంభించారు.

ఈ నాన్ టెలిస్కోపిక్ విధానము తప్పని, మరే డిపార్ట్‌మెంట్‌లోనూ లేదని వెంటనే యీ విధానాన్ని ఎత్తివేసి టెలిస్కోపిక్ విధానాన్ని అమలు చేయవలయునని ప్రజలు, పత్రికలు, టి.వీ.లు నాయకులు ప్రధానంగా సిహెచ్. విద్యాసాగర్ రావు గారు, ఎలక్ట్రానిక్ మీడియా సంవత్సరముల తరబడి కోరగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు మరియు విద్యుత్ సంస్థాధిపతిగా (ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్) జంపాల పార్థసారథి గారు విన్నపాలను మన్నించి టెలిస్కోపిక్ విధానాన్ని పునరుద్ధరించిరి.

అయ్యా కిరణ్ కుమార్ రెడ్డి గారి కాలంలో విద్యుత్ ఛార్జీలను సవరించినపుడు ప్రతిపక్షాల కోరిక మేరకు 50 యూనిట్లకు ఛార్జి పెంచకుండా సహజంగా వుండవలసిన ఒక పట్టికకు బదులు రెండు పట్టికలు వచ్చినవి. తరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని సవరించకపోగా ప్రస్తుతము నాలుగు పట్టికలను తయారు చేయటం టెలిస్కోపిక్ విధానాన్ని ప్రక్కన పెట్టటం చేస్తే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి? ఎన్ని సంవత్సరాలు మళ్ళీ విన్నపాలు ఎవరికి చేసుకోవాలి?

అయ్యా

దయచేసి 1) వ్యవసాయ మోటార్లకు న్యూట్రల్ వైర్ యివ్వండి.

2) ఈసేవా కేంద్రాలలో బిల్లు చెల్లించితే అదనపు రుసుమును ప్రజల వద్ద వసూలు చేయుట నిలపండి.

3) వాణిజ్య అవసరాలకు నిర్ణయించే టారిఫ్ రెండు అంచెలలో వుంటే సరిపోతుంది.

4) నిర్ణయించే యూనిట్ల ఛార్జీలు నిండు అంకెలలో వుండుట మేలు – చిల్లర పైసలలో వుండనక్కరలేదు.

వాస్తవానికి దొంగ కరెంట్ కాల్చేవారిని అరికడితే యీ మాత్రం ఛార్జీలను కూడా వసూలు చేయనక్కరలేదు. ఎందుకంటే హైడ్రో ఎలక్ట్రిసిటీ యూనిట్ (కె.డబ్ల్యు.హెచ్.) ఉత్పత్తి వ్యయం పైసల్లో వుంటుంది. అంతేకాదు చివరకు సోలార్ ఎనర్జీ కూడా రూ. 6-00 లోపే లభిస్తుంది.

మీటర్లు మార్చి, మీటర్లపై డబ్బాలు పెట్టి తాళాలు వేసి ఏమి సాధించారు? ఉల్లిపాయలు దూరే బెజ్జాలను వదిలి ఆవాలు దూరే బెజ్జాలను మాత్రం మూసినట్లైంది. ఫీల్డ్ స్టాఫ్ బాధ్యతాయుతంగా పనిచేస్తే నష్టాల నుండి లాభాలకు మళ్ళటం కష్టం గాదు.

దూరంగా వుండే పల్లెలకు విద్యుచ్ఛక్తి యిచ్చే ఏర్పాటును ప్రైవేటు సంస్థలకు యిస్తే ఆ వూళ్లోనే జనరేటర్ ఏర్పాటు చేసి (సోలార్ అయితే మరీ మంచిది) తక్కువ ఛార్జీలతో లాభదాయకంగా నిర్వహిస్తారు.

ఒక ప్రశ్న

**ఆనాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, జంపాల పార్థసారధి గారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ వారు తీసుకున్న టెలిస్కోపిక్ విధానం ఒప్పా? తప్పా? ఒప్పైతే ఒకే పట్టికతో టెలిస్కోపిక్ విధానం అనుసరించండి. తప్పైతే వారిని ప్రశ్నించండి.**

దయచేసి అవసరమైన చర్యలు తీసుకొని ప్రజలకు మేలుచేయగలరు.

ప్రజల తరపున

**పి.యస్.ఆర్. కృష్ణప్రసాద్**

ప్రతి క్రింది వారికి పంపటమైనది.

సెక్రటరి తెలంగాణ రాష్ట్ర విద్యుత్
నియంత్రణ మండలి
ఇ.నెం. 11-4-660, 5వ అంతస్తు,
సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ – 500 004.

అయ్యా దయచేసి ఒకే పట్టికను ఏర్పాటు చేయమనండి. టెలిస్కోపిక్ విధానాన్ని పాటించమనండి. అన్ని వస్తువుల ధరలూ విపరీతంగా పెరిగినపుడు విద్యుత్ ఛార్జీలను పెంచటం తప్పుగాదు. అది ధర్మబద్ధంగా వుండాలేగాని "దొంగ దెబ్బ" అనే విమర్శకు ఆస్కారమివ్వగూడదు.

మేము సూచించే ఛార్జల పట్టికను గమనించండి. 4 పట్టికల వల్ల వచ్చే రాబడి యీ పట్టిక వల్ల వస్తుంది. టెలిస్కోపిక్ విధానంలోనూ వుంటుంది.

| | | |
|---|---|---|
| 1-100 యూనిట్లకు | రూ. | 2-00 |
| 101-200 యూనిట్లకు | రూ. | 4-00 |
| 201-300 యూనిట్లకు | రూ. | 6-00 |
| 301-400 యూనిట్లకు | రూ. | 8-00 |
| 400 యూనిట్లకు పైన | రూ. | 10-00 |

మరొక విధానము – మీరు కోరుతున్నట్లు ఎక్కువ మందికి మేలు చేద్దామని ఎక్కువ పట్టికలు ఏర్పాటు చేద్దామనుకుంటే ఒకే పట్టికలో క్రింది విధంగా పొందవచ్చు గమనించండి. మొదటి యూనిట్ 1-00 తో ప్రారంభిస్తే ఒక్కొక్క యూనిట్‌కు 2 పైసల చొప్పున పెంచుతూ పోతూ మీరు కోరిక అధిక ధర వచ్చినప్పుడు ఆపి పై యూనిట్లన్నిటికి ఆ ధర వర్తింపచేయవచ్చు. (ప్రారంభపు యూనిట్ ఛార్జీ మీ యిష్టము).

| | |
|---|---|
| 1వ యూనిట్ | 1-00 |
| 2వ యూనిట్ | 1-02 |
| 3వ యూనిట్ | 1-04 |
| 4వ యూనిట్ | 1-06 |
| 5వ యూనిట్ | 1-08 |
| : | : |
| : | : |
| 10వ యూనిట్ | 1-18 |
| 20వ యూనిట్ | 1-38 |
| 100వ యూనిట్ | 2-98 |
| 101వ యూనిట్ | 3-00 |
| : | : |
| : | : |
| 400వ యూనిట్ | 8-98 |
| 401వ యూనిట్ | 9-00 |
| : | : |

**(పెరిగే ఒక్కొక్క యూనిట్‌కి 0-02 పైసలు చొప్పున పెంచుకుంటూ పోవాలి).**

**ఈ పద్ధతి బాగుంటుందా?**